# "శ్రమ... ఫలితం"

పాలగిరి వేణు

కృష్ణా ఎక్స్‌ప్రెస్ కదిలింది

వెళ్తూనే నాన్నగారి కెలా వుండేది ఫోన్ చేయండి

అలాగే'

మొగల్రాజపురం ప్లాటు గురించి మరిచిపోకేం

అబ్బే'


రైలు స్పీడందుకొంది అన్నయ్యకు టా టా చెప్పేశాను పార్కింగ్ లోనుండి కారు బయటకు తీశాను పూర్తిగా తెల్లారినా మంచుతో ముసుగేసినట్లుంది అదో చీకటిలా' వీదిల్లో లైట్లు మాత్రం బ్రహ్మాండంగా వెలుగుతున్నాయి

రాణీగంజ్‌దాటి ట్యాంకు బండ్ వైపు పరుగెత్తుతోంది కారు హుస్సేన్ సాగర్‌పై మంచు దట్టంగా వుంది బండ్ మీద కూడాను సోడియం లైట్లతో రోడ్డంతా వెలుగు వింత శోభ మంచుతో బాటు కురుస్తోంది చిరుచలిగాలి సన్నగా వణుకు కేస్ లోనుంచి సిగరెట్ తీసి వెలిగించాను మనసంతా హుషారుగా వుంది

కారు ఒక్కసారిగా పెద్ద జర్క్ యిచ్చింది ఇంజన్ ఆగిపోయింది కారు దిగి చూశాను బోయినెట్ తీసి చూశాను ఏమీ అర్థం కావటంలేదు ఎలా జర్క్ వచ్చిందో తెలియదు స్టార్ట్ చేయబోయాను సెల్ఫ్ స్టార్టర్ పని చేయడం లేదు ఎవరైనా కారు తోస్తే బావుణ్ను టాంకుబండ్ మీద పలచగా జనం అక్కడక్కడ ఎవరైనా కూలీ దొరికితే బావుణ్ను అంతో యింత పడేసి లిబర్టీ టాకీస్ దగ్గరున్న మెకానిక్ షెడ్‌కు చేర్చేస్తే అంతా మెకానిక్ చూసుకుంటాడు ఇలా రోడ్డుమీద కారు అర్థాంతంగా వదిలేసి ఎ ఆటో పట్టుకుని వెళ్ళి మెకానిక్‌ను తీసుకు వస్తే అంతవరకు ఎలాటి కాపలా లేకుండా రోడ్డు మీద కారు వదిలేయటమే' అమ్మో'' ఈ రోజుల్లో ?

అటు యిటూ చూశాను

పేవ్‌మెంట్ బెంచీమీద ఎవరో కూర్చుని వున్నారు నిండుగా దుప్పటి కప్పుకొన్నాడు




అతడి దగ్గర కెళ్లాను కారు కొంతసేపు తోస్తే డబ్బు లిస్తానని చెప్పాను అతడు వెంటనే అంగీరించాడు ఆ బెంచీ మీదే ఎవరో పదహేనేళ్ళకుర్రాడు పడుకుని వున్నాడు వాణ్ని కూడ లేపి తీసుకొచ్చాడు ఆ దుప్పటి మనిషి

నేను స్టీరింగ్ ముందు కూచున్నాను

కారు కదులుతోంది వాళ్లిద్దరూ తోస్తూనే వున్నారు అర పర్లాంగు తోశాక ఓ రెండు నిముషాలు విశ్రాంతి తీసుకున్నారు బాగా అలసినట్లుంది

మళ్లీ తోపుడు మొదలు ఇంకో అరపర్లాంగు ఉన్నట్లుండి ఏదో క్యాజుయల్‌గా సెల్ఫ్ స్టార్టర్ వేసి చూశాను స్టార్ట్ అయింది అదేంటో మరి ఇందాక ఎందుకు పనిచేయలేదో? ఇప్పుడెందుకు పనిచేస్తోందో తెలియడం లేదు

ఇంజన్ ఆప్ చేయకుండా కారు దిగాను

వాళ్ళిద్దరూ చెమటతో తడిసిపోయి వున్నారు కుర్రాడైతే ఆయాసంతో రొప్పుతున్నాడు ఆ పెద్ద మనిషి దుప్పటితోనే చెమటను తుడుచుకుంటున్నాడు కాని నా కెందుకో అతడు ఎక్కువ శ్రమ పడినట్లు అనిపించింది పర్స్ తీసి అందులోనుండి ఓ ఐదు రూపాయల నోటును బయటకు లాగాను

దుప్పటి మనిషికి యిచ్చాను అతడు తృప్తిగా అందుకున్నాడు

మరి నాకో?

ఆ కుర్రాడి ప్రశ్న నాకు ఆశ్చర్యం కలిగించింది

మీ రిద్దరూ ఒకటి కాదా?

ఇత డెవరో నాకు తెలీదు కారు తోయమంటే ఏదో యింత యిస్తారు కదా అని వచ్చా' అంటూ ఆ కుర్రాడు చిరిగిన పొడుగాటి షర్టుతోనే ముఖాన్ని తుడుచుకుంటూ

దుప్పటి మనిషి వైపు చూశాను

నిజంగా కారు తోసేందుకు తోడుగా తెచ్చుకున్నాను అంతేగాని యీ కుర్రాడితో నాకు ఏలాంటి సంబంధం లేదు

ఇంజన్ మోత వినబడుతూనే వుంది ఏ నిముషంలో ఆగిపోతుందో తెలియదు అందులో

పెట్రోల్ ఖర్చు కూడాను

పోనీద్దూ! పాపం కుర్రాడు ఎంతో కష్టపడి తోశాడు వీడికి ఓ రెండు యిస్తే సరిపోతుంది అని పర్స్‌లోంచి రెండు రూపాయల నోటును తీసి కుర్రాడికి యిచ్చాను నిజంగా చెప్పాలంటే జాలిపడే యిచ్చాను

అదేంటి రెండు యిస్తున్నారు? అన్నాడు కరుగ్గా కుర్రాడు

ఎంతివ్వాలేమిటి? అంటూ ఆశ్చర్య పోవడం నావంతైయింది

నాక్కూడా ఐదే యివ్వాలి

ఎందుకని?

ఇతడెంత కష్టపడ్డాడో అంత కష్టం నేను కూడా పడ్డా

అంటే!

తన వయసుకు ఎంత శక్తి ఖర్చుపెట్టాడో అంతే శక్తి నా వయిసుకు తగ్గట్టు నేనూ ఖర్చు పెట్టాను నిజంగా నేనే ఎక్కువ కష్టపడ్డా కుర్రాడు చిన్న వాడైనా చాలా తెలివిగా సమయస్ఫూర్తిగా మాట్లాడుతున్నాడు అయినా ఫర్లాంగు తోపుడుకు పది రూపాయలు ఖర్చు పెట్టాలంటే నాకు కొంత బాదగానే వుంది పర్సులోంచి యింకో రూపాయి బిళ్ళ తీసిచ్చాను పుచ్చుకోలేదు

ఇస్తే ఐదివ్వండి లేకపోతే యీ రెండు కూడ నాక్కద్దు

ఇవ్వకపోతే ఏం చేస్తావ్? కొంచెం కర్కశంగా అన్నాను

మిమ్మల్ని అడగటం బుద్ధి తక్కువ నన్ను లేపి తీసుకు వచ్చింది యీ పెద్ద మనిషి యితడు నాకు డబ్బు లివ్వాలి అంటూ ఆ కుర్రాడు నా వైపు అదోలా చూసి తన దృష్టిని ఆ దుప్పటి మనిషి వైపు నిలిపాడు ఈసారి దుప్పటి మనిషి ఆశ్చర్యపోవడం అతడి వంతు అయింది

నేనెందుకివ్వాలి ? నా కారు కాదుగా!

మీరు నాతో కారు ఎందుకు తోయించారు శ్రమకు తగ్గట్టు పలితం యిప్పించలేక పోతున్నారు

కారు తోస్తే డబ్బు లొస్తాయని ఎలా అనుకుంటావు ఏదో సాయం చేస్తున్నట్టు ఎందుకు అనుకోవు అంటూ దుప్పటి మనిషి వాదిస్తున్నాడు

మా వైపు రోడ్డు మీద వెళ్ళే జనం అదోలా చూసి పోతున్నారు నిజంగా చెప్పాలంటే యింకో రెండు యిచ్చి యీ వాతావరణంనుండి బయట పడాలని వుంది

మళ్ళీ పర్స్ తీశాను రూపాయి బిళ్ళకు యింకో రెండు రూపాయల నోటు కలిపి ఆ కుర్రాడికి యిచ్చాను కుర్రాడి ముఖంలో సంతోషం వెలిసింది

థ్యాంకూ సార్! అంటూ ఆ కుర్రాడు వెళ్ళిపోతూంటే దుప్పటి మనిషి పిలిచాడు

వెల్ డన్ మై బాయ్! బాగా వాదించావ్! ఈ ఐదు కూడా నీవే వుంచుకో! అంటూ యిందాక నే నిచ్చిన ఐదు నోటును కుర్రాడికి యివ్వబోయాడు

క్షమించండి సార్! అది మీ శ్రమకు తగిన పారితోషికం ఇది నా శ్రమకు తగిన ఫలితం విలువాను మీ ఐదు మీరే వుంచుకోండి నాకు అక్కర్లేదు ! వస్తా సార్!! గుడ్ బై అంటూ ఆ కుర్రాడు వడి వడిగా అడుగులేసుకుంటూ ముందుకు వెళ్ళిపోయాడు వెనక్కి తిరిగి చూడకుండా !

ఇంతలో మా ముందు బెంజ్ కారు వచ్చి ఆగింది అందులోనుండి డ్రైవర్ దిగి కారు వెనక తలుపు తెరిచి నిలబడ్డాడు ఎంతో వినయంగా

దుప్పటి మనిషి దుప్పటి కాదు ఖరీదైన ఓ సిల్కు శాలువా భుజమ్మీదకు లాక్కొని నేనిచ్చిన ఐదు రూపాయల నోటును ఒక్కసారి ముద్దెట్టుకుని శ్రమకు తగిన పారితోషికం అంటూ తన జేబులో భద్రంగా వుంచుకున్నాడు

థాంక్యూ! థాంక్యూ!! అంటూ నా చేయిని మృదువుగా స్పృశించి కారెక్కి వెళ్ళిపోయాడు

అతడు హైదరాబాద్‌లో పెద్ద బిజినెస్ మాగ్నెట్ రమేష్ చౌదరి ఎంతో ఆశ్చర్యపోయ...

శ్రమకు తగిన పారితోషికం శ్రమకు తగిన పలితం నేను సరిగా అర్థం చేసుకోనేలోపుగా

నా కారు యింజన్ మళ్ళీ ఆగిపోయింది □

